విశాలాంధ్ర

3 నెలల జీతాలు ఇవ్వకపోతే కలెక్టరేట్ ముట్టడిస్తాం

ఏ.పి మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకాష్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న బడుగు, బలహీన వర్గాలకు చెందిన పారిశుద్ధ్య కార్మికులకు, సెక్యూరిటి గార్డులకు, సూపర్వైజర్లుకి జీతాలు చెల్లించకపోతే పోరాటాలు ఉధృతం చేస్తామని ఏ.పి మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూదోట ప్రకాష్ ప్రభుత్వ వైద్యాధికారులను, కాంట్రాక్టర్లను హెచ్చరించారు. మంగళవారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వద్ద ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పూదోట ప్రకాష్ మాట్లాడుతూ హాస్పిటల్స్ లో ఉన్న పేషేంట్లకి ఇబ్బంది కలగకుండా, ఆసుపత్రులని ప్రాణాలు లెక్కచేయకుండా శుభ్రం చేస్తున్న టి.వి.టి గ్రూప్, స్కాట్ లేండ్ గ్రూప్ కాంట్రాక్టర్లు పాలకుల దన్ను చూసుకుని నెలల తరబడి జీతాలు చెల్లించకుండ శానిటేషన్ వర్కర్లతో, సెక్యూరిటి గార్డులతో గొడ్డు చెక్కిరి చేయించుకుంటారా అని మండి పడ్డారు. జీతాలు ఇవ్వనప్పుడల్లా రోడ్డెక్కి ధర్నాలు చేస్తేనే జీతాలు వేస్తారు లేకుంటే వారిని పండుగల్లో కూడా పస్తులు ఉంచుతారా అని ప్రశ్నించారు. జిల్లా ప్రభుత్వ సర్వజన, పి.హెచ్.సి, సి.హెచ్.సి, ఏరియా ఆసుపత్రలల్లో పనిచేశ్తున్న కాంట్రాక్ట్ పారిశుద్ధ్య, పెస్ట్ కంట్రోల్ వర్కర్లకు, సూపర్వైజర్లుకి ప్రభుత్వం జారీ చేసిన 549 జీవో ప్రకారం కాంట్రాక్ట్ వర్కర్స్‌కి 16 వేలు, సెక్యూరిటీ గార్డులకి జి.ఓ నెం. 43 ప్రకారం జోన్ 1 వారికి 11,912 /-, జోన్ 2 వారికి 11162 /-, జోన్ 3 10,912 /- జీతాలు ప్రకటించిన ప్రభుత్వం వర్కర్స్ జీత భత్యాల విషయం తెలంగాణ రాష్ట్రంలో నల్లగొండ జిల్లాకు చెందిన టి.వి.టి గ్రూప్స్ అనే కాంట్రా క్టురుకి, భీమవరంలో ఉన్న స్కాట్ ల్యాండ్ గ్రూప్ కాంట్రాక్టరుకి అప్పగించడం అంటే దళారీ వ్యవస్థను ఎంతలా పోషిస్తున్నారో తేటతెల్ల మవుతుందని అన్నారు. ఇలా దళారీ చేతుల్లో పెట్టడం వలన పెరిగిన వేతనాలు ఇవ్వకుండా, ప్రతి నెలా సక్రమంగా జీతాలు చెల్లించకుండా వర్కర్స్ బ్రతుకులతో ఆడుకుంటున్నారని మండి పడ్డారు. శ్రమకి తగిన జీతం లేక, ప్రతి నెల జీతాలు అందకపోవడం వలన ప్రభుత్వాలు పెంచుతున్న ధరల భారాలను తట్టుకోలేక అప్పులపాలు అయ్యి వడ్డీ వ్యాపారుల చేతుల్లో చిక్కి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టరు మారిన తర్వాత 20 మాసాలు నుంచి పిఎఫ్ ఎంత జమ అవుతుందో, ఈఎస్ఐ ఎంత కటింగ్ చేస్తున్నారో ఇంతవరకు ఫే స్లిప్పులు ధ్వారా తెలియజేయకుండా నాటకాలాడుతూ తక్కువ వేతనాలు చూపిస్తూ దోపిడీకి పాల్పడుతున్నారని అన్నారు. పెద్దాసుపత్రి నేడు మెడికల్ కాలేజి అయినందున వార్డులు పెరిగిడం వలన ఆసుపత్రిలో సరిపడా వర్కర్స్ నియమించకుండా తక్కువమంది వర్కర్స్ తో వెట్టిచాకిరీ చేయించుకుని ప్రభుత్వం జారీ చేసిన జీవో 549 ప్రకారం జీతాలు ఇవ్వకుండా కాంట్రాక్టరు కార్మికులందర్నీ మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కరోనా సీజన్లో కూడా ఇల్లు, పిల్లల్ని వదిలి ప్రాణాలు పణంగా పెట్టి, కరోనా రోగులకు సేవ చేసి వర్కర్స్ అందరూ కరోనా బారిన పడిన వారిని కనీసం ఎవ్వరూ పట్టించుకోకపోగా ప్రభుత్వం మాత్రం వీరి పట్ల నిర్లక్ష్యం చూపు తుందన్నారు. ప్రభుత్వ పెద్దలు వెంటనే కలుగజేసుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్స్ అందరిని అప్కాస్ లో చేర్చి ప్రతి నెలా జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు. వర్కర్స్ తో కాయాకల్పలాంటి పనులు చేయించుకుని అవార్డులు అధికారులకి, కష్టించి పని చేస్తున్న వర్కర్స్‌కి వేధింపులు, ఆకలి మిగులుతుందన్నారు. తక్షణమే అధికారులు స్పందించి పెండింగ్ జీతాలు చెల్లించి, ప్రభుత్వం ఇచ్చిన జీవోల ప్రకారం కాంట్రాక్టర్లు చేత జీతాలు ఇప్పించి వర్కర్స్ సమస్యలు సామరస్యంగా పరిష్కారం చేయలేని పక్షంలో రానున్న రోజుల్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఉద్యమం తీవ్రతరంగా చేస్తామని హెచ్చరించారు. తరువాత జరగబోయే పరిస్థితులకి మీరే బాధ్యత వహించాల్సి వస్తుందని పూదోట ప్రకాష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేగల అప్పలరాజు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పురం అప్పారావు, బాలి గౌరినాయుడు, నెల్లిమర్ల సిపిఐ కార్యదర్శి తాలాడ సన్నిబాబు, పి.ఆర్.ఓ కాళ్ళ పాపారావు, మరియు మహారాజా, ఘోషా, నెల్లిమర్ల, గజపతినగరం, బొబ్బిలి, రాజాం, భోగాపురం, పార్వతీపురం ఆసుపత్రిల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ వర్కర్స్, సురవైజర్లు పాల్గొన్నారు.

అంగన్వాడీలను క్రమబద్ధీకరించాలి

విశాలాంధ్ర - కొత్తవలస : మండలం లోని పని చేస్తున్న అంగన్వాడీలను కంబద్ధీకరించాలని ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు దేగల అప్పలరాజు డిమాండ్ చేశారు. వియ్యంపేట పరిధిలో పనిచేస్తున్న అంగన్వాడి లకు ఈనెల 25వ తారీకున విజయవాడలో తలపెట్టిన ధర్నాకు ఒకరోజు సెలవు మంజూరు చేయాలని కోరుతూ వియ్యంపేట ప్రాజెక్టు డైరెక్టర్ కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు . రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఏఐటీయూసీ సిఐటియు యూనియన్ సంఘం ఆధ్వర్యంలో ధర్నాకు వెళ్తున్నట్లు తెలిపారు.

క్లెయిమ్స్ తక్షణమే పరిష్కరించాలి : కలెక్టర్

విశాలాంధ్ర - విజయనగరం : ఓటర్ల సవరణ లో భాగంగా ఫారం 6,7,8 క్రింద వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. నోటీసులు జారీ చేసే ప్రక్రియ ఈ శుక్రవారం లోగా పూర్తి కావాలని సూచించారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కలెక్టర్లు కు పలు సూచనలు జారీ చేశారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టరు, జేసీ మయూర్ అశోక్, డి.ఆర్.ఓ అనిత తదితరులు ఈ సమావేశానికి హాజరైనారు. బుధవారం నుండి ఈవిఎంల వెరిఫికేషన్ చేపట్టి 14 లోగా పూర్తి చేస్తామని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులతో మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితా కార్యక్రమంలో రాజకీయ పార్టీలు సమర్పించిన క్లెయిమ్‌లు అభ్యంతరాలు, అనోమలిస్, చనిపోయిన, డూప్లికేట్, బదిలీ చేయబడిన, నకిలీ ఓటర్ల జాబితాల వెరిఫికేషన్, ఎపిక్ కార్డ్ జనరేషన్, తదితర ఆన్లైన్‌లో పెండింగ్ ఉన్న అంశాలను వెంటనే డిస్పోజ్ చేయాలని అన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలుకు ఎంతో మేలు

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి తాడ్డి

విశాలాంధ్ర - మెరకముడిదాం : రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలుకు ఎంతో ఉపయోగ పడుతుందని జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి తాడ్డి వేణుగోపాల రావు అన్నారు మంగళవారం నాడు గర్భాం -2 సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా వేణుగోపాలరావు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో అమలు జరగని పథకాలు మన రాష్ట్రంలో అమలు అవుతున్నాయని అన్నారు. పేదలుకు సేవ చేయటమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉద్దేశ్యం అని ఆయన అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంనకు సుమారు 700 మంది రోగులు హాజరు అయ్యారు. రోగులుకు వైద్యాధికారులు అనిల్ కుమార్ రెడ్డి, అజీత్ కుమార్, పూజా వైద్య సేవలు అందించారు. అనంతరం రోగులుకు అవసరం అయిన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. వైద్య శిభిరంలో నయం కాని రోగులును జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జి.గాబ్రియేలు, మండల వైసీపీ నాయకులు ఎస్.శ్రీనివాసరావు, తాడ్డి చంద్ర శేఖర్, ఎంపిడిఓ బి.రత్నం, ఉపాధి హామీ పథకం ఏపిఓ అప్పల నాయుడు, పిఆర్ ఏఇ హరికృష్ణన, ఏఈ పార్వతి, కార్యదర్శి వాసుదేవ రావు, సిబ్బంది, సర్పంచ్లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

2వ రోజు 'గడపగడపకు మన ప్రభుత్వం'

విశాలాంధ్ర - తెర్లాం : తెర్లాం మండలం నందబలగ సచివాలయ పరిధిలో గల రామన్న వలస, చిన నందబలగ గ్రా మాల్లో 2వ రోజు మంగళ వారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పాల్గొన్నారు. ఆయన వెంట ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు, ఏఎంసీ చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు, ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రభుత్వ అధికారులు, వైసీపీ నాయకులు హాజరయ్యారు.

పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ : ఎమ్మెల్యే బడ్డుకొండ

విశాలాంధ్ర - నెల్లిమర్ల : పేదల ఆరోగ్యంపై వైసిపి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పల నాయుడు అన్నారు. నెల్లిమర్ల మండలం రామతీర్థంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని చెప్పారు. ఏడు రకాల పరీక్షలు ఉచితంగానే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్య క్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ గదల సన్యాసి నాయుడు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములు నాయుడు, ఎంపీడీఓ రామారావు, తహశీల్దార్ ధర్మరాజు, సర్పంచి గేదెల చిరంజీవి, కంచరాపు రాము, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, వైద్యులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్యం

ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర - బొబ్బిలి : జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమానికి నాంది పలికారని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. మంగళవారం మండలం పారాది గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ఆయన పాల్గొన్నారు. అక్కడ వైద్య పరీక్షలు చేయించు కోవడానికి వచ్చిన రోగులతో ఆయన మాట్లాడి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరికి ఏ విధమైన పరీక్షలు చేయాలన్న, మందులు ఇవ్వాలన్న అంత ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని తెలియజేశారు. శిబిరం వద్దకు వచ్చే ప్రజలకు వైద్య సిబ్బంది అందించే సేవలను ఆయన పరిశీలించారు. క్షుణ్ణంగా ఆరోగ్య పరీక్షలు చేసి అవసరమైన మందులు రోగులకు ఇచ్చి వాళ్లను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని శిబిరంలో పాల్గొన్న వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషలిస్ట్ డాక్టర్లతో స్థానికంగానే ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రతి సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రజలందరికీ ఉచిత వైద్యసేవలు అందిస్తారని తెలియజేశారు. ప్రతి గ్రామంలో నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి ముందుగా గ్రామంలో వాలంటీర్లు, ఏఎన్ఎంలు ఆరోగ్య సర్వే చేసి శిబిరంలో మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాల నాయుడు, సర్పంచ్ ప్రతినిధి ఉత్తరావల్లి దనంజయ నాయుడు, ఎంపీటీసీ అల్లాడ ఉమ, మండల పార్టీ అధ్యక్షుడు ఉత్తరావల్లి అప్పలనాయుడు, ఎంపీడీఓ రవికుమార్, వైసీపీ నాయకులు కనిమేరక సత్యం, అల్లాడ ప్రసాద్, పైడిరాజు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మన ప్రభుత్వ లక్ష్యం..ఆరోగ్య ఆంధ్రప్రదేశ్

ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : మన ప్రభుత్వ లక్ష్యం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధించడమేనని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. ఎస్.కోట మండల కేంద్రం, ఎస్.కోట-గ్రామ సచివాలయం పరిధిలోని, చింతలబడి పాఠశాలలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మంగళవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు చేరువ కావడానికి ఇప్పటికే అనేక పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేటినుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజల సంరక్షణ కోసం ఆరోగ్య సురక్ష పథకం ప్రారంభించారని, 45 రోజుల పాటు ఈ ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించ నున్నారని తెలిపారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా అందరికీ ఉచిత ఆరోగ్య పరీక్షలు, ఇంటింటికి వెళ్లి వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించనున్నారన్నారు. రాష్ట్రంలో కోటి 60 లక్షల కుటుంబాలను వైద్య బృందాలు కలిసి ఏడు రకాల వైద్య పరీక్షలను నిర్వహించనున్నారని, గ్రామాలలోనే సురక్ష క్యాంపులను నిర్వహించి వారికి కావలసిన వైద్య సహాయాన్ని అందించనున్నారని తెలియజేసారు. జగనన్న ఆరోగ్య సురక్షతో మరింత మెరుగైన వైద్యం అందించడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టారని, స్థానికంగానే స్పెషలిస్ట్ డాక్టర్లతో ప్రజలకు కావాల్సిన వైద్యం అందించటం కోసమే ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమని పేర్కొన్నారు. మొత్తం 10,032 సచివాలయాల పరిధిలో విలేజ్ క్లినిక్స్ అందుబాటులోకి తెచ్చారని, ప్రతి పి.హెచ్.సి లోను ఇద్దరు డాక్టర్లను అందుబాటులో ఉంచుతున్నారని, ప్రతి గ్రామాన్ని, ప్రతి ఇంటిని ఆరోగ్య సురక్ష లో భాగంగా జల్లెడ పట్టి, అవసరమైన ఆరోగ్య పరీక్షలు చేసి ప్రజలకు కావలసిన వైద్య సదుపాయాలను అందిస్తారని తెలిపారు. ఈ సందర్భముగా, కార్యక్రమంలో ఏర్పాటుచేసిన ఆరోగ్య శిబిరములను సందర్శించారు. అనంతరం, పాఠశాల ఆవరణలో గల భవిత కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులకు అందుతున్న సదుపాయముల గురించి అడిగి తెలుసుకుని, వారికి అన్ని వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి సంది సోమేశ్వరరావు, వైస్ ఎం.పి.పి ఇందుకూరి సుధారాజు, ఎస్.కోట మేజర్ పంచాయితీ సర్పంచ్ జి.సంతోషికుమారి, వార్డు మెంబర్లు సూరిబాబు, శేఖర్, భారతి, గణేష్, నాయకులు వాకాడ రమణ, గంగరాజు, వెంకటరమణ, తహశీల్దాలహర్ శ్రీనివాసరావు, పంచాయితీ విస్తరణాధికారి లక్ష్మి, వైద్యాధికారులు, పంచాయితీ కార్యనిర్వహణాధికారి, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటికి ప్రకృతి వ్యవసాయ పద్ధతులు

విశాలాంధ్ర - మక్కువ : మండలంలోని నంద పంచాయతీ నంద, బొడ్డవలస, పేదఊటగెడ్డ, గైశీల గ్రామాలలో మంగళ వారం డీపీఎం షణ్ముఖరాజు ఆదేశాలు , సూచనలు మేరకు ఇంటింటికి ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలని వివరించినట్లు యూనిట్ ఇంఛార్జిలు నలితం గంగరాజు, ఉర్లక నాగార్జునలు తెలిపారు.వారు మాట్లాడుతూ ముందుగా గ్రామంలోని రైతులతో ర్యాలీ చేసి, ఈ సంవత్సరం ప్రతి ఒక రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలని, రసాయనిక పురుగు మందులు వాడకం తగ్గించాలని, ఈప్రకృతి వ్యవసాయం చేయడంవల్ల పెట్టుబడులు తగ్గి, అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. తద్వారా ఆరోగ్యకరమైన ఆహారం తినవచ్చని, భావితరాలకు మంచి భూమిని అందించవచ్చన్నారు. ప్రతీ రైతు ఇంటికు వెళ్లి ప్రకృతి వ్యవసాయ సాగు గూర్చి వివరించారు.అలాగే బొడ్డవలస గ్రామంలో పెరటి తోటలకు కూరగాయల విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ మేకర్ ధనబాబు, రైతుశాస్త్ర వేత్తలు అశోక్, రాంబాబు, ఐసీఆర్పీలు నరసింహమూర్తి, వెంకటరమణ, అప్పలరాజు, వెంకటరావు, పాపారావు, సుందరరావు, ప్రశాంత్, అన్నారావు,రైతులు పాల్గొన్నారు.

శంబరలో 'గడపగడపకు మన ప్రభుత్వం'

విశాలాంధ్ర - మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలం శంబర గ్రామంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో గౌరవ గిరిజనశాఖమంత్రి పీడిక రాజన్నదొర మరియు వైసిపి మండల నాయకుడు శ్రీ మావుడి రంగునాయుడు ,గౌరవ జడ్పిటిసి మావుడి శ్రీనివాస్ నాయుడు పాల్గొన్నారు. అలాగే గడపగడపకు వెళ్లి దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్క లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అవినీతిరహిత పరిపాలన జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాన్ని అందించాలని ముఖ్య ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో గడపగడపకు వైద్య సిబ్బందిని పంపించి వివిధ రకముల వైద్య సేవలను అందిస్తారని తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న ప్రభుత్వంలో అందించిన సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు మన ప్రభుత్వం వచ్చాక కలిగే మేలును వారికి వివరించి ప్రభుత్వ పనితీరు గురించి వారిని అడిగి తెలుసుకున్నారు . ఈ కార్యక్రమంలో గౌరవ గిరిజనశాఖమంత్రి పీడిక రాజన్నదొర మరియు వైసిపి మండల నాయకుడు శ్రీ మావుడి రంగునాయుడు ,గౌరవ జడ్పిటిసి మావుడి శ్రీనివాస్ నాయుడు వైసీపీ సర్పంచులు , అల్లు వెంకటరమణ పూడి దాలి నాయుడు ఎంపీటీసీలు ,మక్కువ తాసిల్దారు సూర్యనారాయణ ఎంపీడీవో సూర్యనారాయణ వాలంటరీలు కన్వీనర్లు గృహసాలు సచివాలయం సిబ్బంది, ఇతర మండల అధికారులు మరియు నాయకులు పాల్గొన్నారు .

జగనన్న ఆరోగ్య సురక్షలో అంగన్వాడీ స్టాళ్లు ఏర్పాటు



విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల్లో అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది ఆధ్వర్యంలో అంగన్వాడీ స్టాళ్లు ఏర్పాటుచేసి అందరికీ పోషకాహార విలువలు గూర్చి తెలియజేస్తున్నట్లు ఐసీడీఎస్ పిఓ సిహెచ్, సుగుణ కుమారి, సూపర్ వైజర్ యు.పూర్ణిమలు తెలిపారు. మంగళవారం అంటిపేట గ్రామ సచివాలయంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఏర్పాటు చేసిన స్టాల్ వద్ద సిబ్బందితో కలిసి మాట్లాడారు. గర్భవతులు,బాలింతలు మరియు ఆరు సంవత్సరాల లోపు పిల్లలలో రక్త హీనత, లోపపోషన నివారణకు పోషకాహార ప్రదర్శన చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాల ద్వారా మెరుగైన పోషకాహార సేవలు అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నా పళ్లెంలో సమతుల్య ఆహారం గూర్చి పలు రకాల పోషకాహారాలు, కూరగాయలు పళ్ళు ప్రదర్శన నిర్వహించారు.జిల్లా కలెక్టర్, జిల్లా పిడి అదేశాలు సూచనలు సలహాల మేరకు అన్ని సచివాలయంలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల్లో స్టాళ్లు ఏర్పాటుచేసి అందరికీ పోషకాహార విలువలు గూర్చి తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఎం. విజయలక్ష్మి, డి అరుణ కుమారి, టి. లక్ష్మిబాయి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ రాజ్యాంగంను కాపాడండి : టీడీపీనేతలు జగదీష్, విజయ్ చంద్ర, చిరంజీవులు

విశాలాంధ్ర - పార్వతీపురం : టీడీపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబుకు సంఘీభావాన్ని తెలియజేస్తూ, తక్షణమే బెయిల్ మంజూరు చేసి విడుదల చేయాలని కోరుతూ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ఆయనకు చూపించి, జగన్ రాజ్యాంగానికి స్వస్తి పలకాలని టీడీపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ జగదీష్, టీడీపి నియోజక వర్గ ఇంచార్జి విజయ్ చంద్ర,మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులలు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు గర్భాపు ఉదయభాను, గొట్టాపు వెంకట నాయుడు, బార్నాల సీతారాం, గుంట్రెడ్డి రవికుమార్, దొగ్గ మోహన్, కొల్లి తిరుపతిరావు, పెంకి వేణు గోపాల నాయుడు, రౌతు వేణుగోపాల నాయుడు, పోల సత్యనారాయణ, బోను దేవిచంద్ర మౌళి, కోరాడ నారాయణరావు, సాల హరి బడేగౌరునాయుడు, పెంటసత్యం నాయుడు, బుడితి శ్రీను,శ్రీరాములు, సబ్బాన శ్రీను,గౌరజాన చంద్రమౌళి, టి వెంకటరమణ, కోలా బాబు, ఎస్ భాస్కరరావు, జాగాన రవికుమార్, వంజరాపు గుంపస్వామి, తేలుశేఖర్, కొట్నానరామక్రిష్ణ నాయుడు, రెడ్డి భాస్కరరావు,యు సూర్యనారాయణ, గరికయ్య, జగన్నాధం,సత్యనారాయణ పాల్గొన్నారు

నిందితుడుకు 20 సంవత్సరాల ఆరు నెలలు జైలు శిక్ష

విశాలాంధ్ర - సీతంపేట : ఈ రోజు శ్రీకాకుళం 2 వ అదనపు జడ్జి కోర్ట్, ఇంచార్జ్ పోక్సో కోర్ట్. కె శ్రీదేవి తీర్పు అమలు చేశారు. పూర్తి వివరాల్లోకి వెళ్లినట్లయితే మన్యం జిల్లా, సీతంపేట మండలం, సోమగండి గ్రామానికి చెందిన గంట సంతోష్ కుమర్ తండ్రి లేటు అర్జున్, వయస్సు 31 సం., అను ఆతనికి 20 సంవత్సరాల 6 నెలలు జైలు శిక్ష, మరియు రూ.4, లక్షల నష్టపరిహారం, రూ.5000/ రూపాయలు జరిమానా విధించటం జరిగింది. వివరాలు లోకి వెళితే గంట సంతోష్ 2018 సంవత్సరం లో తన గ్రామనికే చెందిన 8 సంవత్సరాల బాలికను బలవంతంగా అత్యాచారాం చేసినందున సీతంపేట పోలీస్ స్టేషన్‌లో ఫోక్ షో కేస్ నమోదు చేయబడింది డీజీపీ ఆదేశాల ప్రకారం ఇటువంటి కేసులను ఐడెంటిఫై చేసి కోర్ట్ లో త్వరగా ట్రయిల్ రన్ అయ్యే విధంగా చూడటం జరిగింది. ఈ రోజు అనగా తే 03.10.2023 దిన ముద్దాయికి శిక్ష విధించబడింది. ఈ కేస్ ట్రయిల్ సమయంలో మరియు శిక్ష పడటంలో పార్వతీపురం మన్యం జిల్లా దిశ డి.ఎస్.పి హర్షిత సమక్షంలో వారి సిబ్బంది మరియు సీతంపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది కృషి చేయడం జరిగింది. ఇటువంటి నేరాలకు ఎవరైనా పాల్పడితే కఠినమైన శిక్షలు తప్పవు అని తెలిపారు.

జగనన్నఆరోగ్య సురక్ష రోగులకు వరం : ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర - సీతానగరం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభంచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష రోగుల పాలిటవరమని పార్వతీపురం ఎమ్మెల్యే జోగారావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టరు జగన్నాథరావులు తెలిపారు. మంగళవారం నాడు మండలంలోని అంటిపేట గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభం చేశారు. శిబిరం వద్ద ఏర్పాటుచేసినఐదు కౌంటర్ల ద్వారా అందజేస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. 400మందికి పైగా రోగులకు వైద్యసేవలు అందించారు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జెఏఎస్ హెల్త్ క్యాంప్ లకు రెండువారాల ముందుగానే వైద్య సిబ్బంది, గ్రామ వాలంటీర్లు ఇంటింటి ఆరోగ్య సర్వే ప్రారంభించి పూర్తిచేసి అవసరమైన వారికి టోకెన్లు అందజేశారని తెలిపారు. 18ఏళ్లు దాటినవారికి బిపి షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 13గ్రామ సచివాలయంలలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు జరుగుతున్నట్లు తెలిపారు. 13 మంది జిల్లా అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. ఈనెల 30న మొదటి రోజు 14 సచివాలయంలలో దాదాపు 8 వేల 199 మందికి వైద్యసేవలు అందించామని తెలిపారు. మంగళవారం నిర్వహించిన వైద్యశిబిరంలో సీతానగరం పి హెచ్ సి వైద్యులు ఉషారాణి, శిరీష, విశాఖ కేజీహెచ్ ఆసుపత్రి నుంచి విచ్చేసిన ఇద్దరు స్పెషలిస్ట్ వైద్యులు సుభిధ , భవ్యశ్రీ, డెంటిస్ట్ ఎన్ సాయి కుమార్, డాక్టరు ప్రభుతేజలు తనిఖీలు నిర్వహించి మందులు అందజేశారు.అంగన్వాడీ సిబ్బంది పౌష్టికాహారం స్టాల్ ఏర్పాటు చేయగా ఐసీడీఎస్ పిఓ సుగుణ, సూపర్ వైజర్ పూర్ణిమ,ఎంపిపి బలగ రవనమ్మ, జడ్పీటీసీ మామిడి బాబ్జి, తహశీల్దార్ ఎన్వీ రమణ, ఎంపిడిఓ ప్రసాద్, ఈఓపిఆర్డీ వర్మ, ఎంఈఓ వెంకట రమణ, ఆర్ ఐ శ్రీనివాసరావు, సిహెచ్ఓ ఎన్వీ రమణ, హెచ్ వి భవానీ, హెచ్ఎస్ శర్మ,సర్పంచ్ బొంగు తిరుపతిరావు, ఎంపీటీసీ నిర్మల, కృష్ణంనాయుడు, దానబాబు, ఈశ్వర నారాయణ, గోపాల్, ముకుంద, సూర్య నారాయణ, సచివాలయంసిబ్బంది శశి భూషణరావు, రాజారత్నం, వినయ్ కుమార్, సీతారాం, నవీన్ కుమార్, సునీత, వెంకటరమణ, లావణ్య, ఆదిలక్ష్మి, గౌరీశ్వరితో పాటు వివిధ సచివాలయాల సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శిబిరంవద్ద ఏర్పాటు చేసిన నమోదు స్టాల్, మందుల స్టాళ్లు, హెల్ప్ డెస్క్, అంగన్వాడి స్టాళ్లు తదితర ఏర్పాట్లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టరు జగన్నాథరావు పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో ఆరోగ్యకర సమాజం



విశాలాంధ్ర - బలిజిపేట/బెలగాం : ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామాల్లో వైద్య సేవలు అందించి ఆరోగ్యకర సమాజానికి కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. బలిజిపేట మండలం వెంగాపురం గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే అలజంగి జోగారావుతో కలసి సందర్శించారు. వైద్య శిబిరంలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల తీరును పరిశీలించారు. క్రానికల్ డిసీజ్ కేసులు గుర్తించారా, ఎక్కువగా ఏఏ జబ్బులతో రోగులు శిబిరానికి వస్తున్నారని వైద్యులను ప్రశ్నించగా సీజనల్ వ్యాధుల పైన అధికంగా కేసులు నమోదు అవుతున్నాయని కలెక్టర్ కు తెలిపారు. వైద్య శిబిరంలో ఏర్పాటు చేసిన పలు విభాగాలను, మందుల నిల్వలను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికీ వాలంటీర్లు, ఎఎన్ఎంల ఆరోగ్య సర్వేతో పాటు గ్రామ సచివాలయ పరిధిలోని సిడి ఎన్సిడి సర్వే జాబితా వివరాల ఆధారంగా రోగులను గుర్తించి ఏ ఒక్కరూ వైద్యానికి దూరం కాకుండా మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఆరోగ్యశ్రీ క్రింద అత్యవసర పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న ఆసుపత్రులపై శిబిరానికి వచ్చే రోగులకు అవగాహన కల్పించాలని సూచించారు. శిబిరానికి వచ్చే వారికి అవసరమైన ఆరోగ్య చికిత్సలతో పాటు మనోధైర్యాన్ని నింపాలన్నారు. అనారోగ్యంతో అధిక డబ్బులు ఖర్చుపెట్టి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోకూడదన్న ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గ్రామాల్లో నిర్వహిస్తుందన్నారు. అక్కడ ఉన్న వృద్ధురాలితో వైద్య సేవలు అందుతున్న సేవలపై ఆరా తీయగా గ్రామంలో నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉండి సేవలు అందిస్తుండడంతో ఎవరి అవసరం లేకుండా వైద్య పరీక్షలు కోసం శిబిరానికి స్వయంగా వచ్చానని ఆమె బదులివ్వడంతో కలెక్టర్, శాసన సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఆరోగ్యకర గ్రామాలకు జగనన్న సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జి.నాగమణి, సర్పంచ్ జి.అమ్మడమ్మ, ఎంపిటిసి జి.మురళి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. టి.జగన్మోహన్ రావు, తాహసిల్దార్ అప్పారావు, వైద్యులు డి.కిరణ్మయి, ఎల్.సందీప్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు శ్రీరామరక్ష



విశాలాంధ్ర - పాచిపెంట : జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు శ్రీరామరక్షని ప్రజా ఆరోగ్యమే ధ్యేయంగా వైసీపీ ప్రభుత్వం పనిచేస్తుందని, ఎంపీపీ బద్నాన ప్రమీల జడ్పీ వైస్ చైర్మన్ కొర్రజన్ని సింహాచలం అన్నారు. మండలంలోని కేరంగి పంచాయతీ నందేడువలసలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం స్థానిక సర్పంచ్ సోముల లచ్చయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీపీ, జడ్పీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తూ తన పాలను కొనసాగి స్తున్నారు. అందులో భాగంగా ప్రభుత్వాసుపత్రులను రూపురేఖలు మారుస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నారన్నారు. గ్రామాల్లో ఇంకా కొంతమంది వైద్య సేవలు అందకా ఇబ్బంది పడుతున్నవారిని గుర్తించి వైద్యం అందించాలని ప్రధాన ఉద్దేశంతోనే ఈ జగనన్న ఆరోగ్య సురక్షణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. గతంలో ప్రజల ఆరోగ్యం, సంక్షేమం గురించి ఏ ప్రభుత్వం కూడా ఆలోచించిన సందర్భాలు లేవన్నారు. ఆర్థికంగా పేద ప్రజలను ఆదుకోవడంకోసం వైయస్సార్ చేయూత, వైయస్సార్ ఆసరా, విద్య దీవెన, వసతి దీవెన, అమ్మ ఒడిలాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ముఖ్యమంత్రికి మంచి చేయాలని ఆలోచన ఉన్నప్పుడు పేద ప్రజలకు మంచి జరుగుతుందని అలాంటి మంచి ఆలోచన జగన్మోహన్ రెడ్డి గారికి ఉంది, కాబట్టే ఈరోజు పేద ప్రజలు అందరికీ కూడా మంచి జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో రాజన్న దొర గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ శివకుమార్, పాచిపెంట గురువు నాయుడుపేట స్థానిక వైద్యాధికారులు, స్థానిక ఎంపీటీసీ డోనరు సీతమ్మ, నాయకులు డోనేరు లచ్చయ్య, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

నగరాభివృద్ధిలో కాంట్రాక్టర్లు భాగస్వామ్యం కావాలి : డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : నగరాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కార్పొరేషన్ కాంట్రాక్టర్లకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పిలుపునిచ్చారు.మంగళవారం కార్పొరేషన్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నేతృత్వంలో నూతనంగా ఏర్పాటు అయిన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. నగరపాలక సంస్థ కార్యాలయానికి ఆనుకొని ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ పై అంతస్తులో అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామిని కార్పొరేషన్ కాంట్రాక్టర్ల సంఘం ఘనంగా సత్కరించింది. కార్యాలయ ప్రారంభోత్సవం అనంతరం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ నగరాభివృద్ధిలో కార్పొరేషన్ కార్పొరేటర్లు భాగస్వామ్యం కావాలన్నారు. అందరి సమిష్టి సమన్వయంతో అభివృద్ధి సాధ్యమన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన కార్యాలయాన్ని ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇదే ఒరవడితో మరింత ఉత్సాహంగా అభివృద్ధి పనులు పూర్తిచేసి నగరాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే క్రమంలో కాంట్రాక్టర్ల పాత్ర కీలకమని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మున్సిపల్ స్థలాలను విక్రయించి అభివృద్ధి చేసినట్లుగా చూపించే వారిని అన్నారు. 40 ఏళ్లలో తెలుగుదేశం పార్టీ సగం రోజులు పాలించగా, కాంగ్రెస్ వైసిపి నేతృత్వంలో మిగిలిన సగం రోజులు తామే అధికారంలో ఉన్నామని గుర్తు చేశారు. కానీ ఎట్టి పరిస్థితుల్లోనూ మున్సిపల్ స్థలాలను ఒక్క గజం కూడా విక్రయించిన దాఖలు తమ హయాంలో లేవని అన్నారు. ఉన్న వనరులతోనూ, మరింత అవసరమైన నిధులను ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మరి నగరంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని చెప్పారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాంట్రాక్టర్లను ఆదుకునే రీతిలో కృషి చేస్తున్నామన్నారు. నగరం అభివృద్ధి చెందితే ఆ పేరు తన ఒక్కడికే కాకుండా నగర ప్రజలందరికీ వస్తుందన్న విషయాన్ని స్పష్టం చేశారు. పాలన పూర్తి పారదర్శకంగా, అవినీతి రహితంగా చేస్తున్నామన్న విషయాన్ని గుర్తించాలన్నారు. నగరానికి ఏదైనా మంచి పని చేయాలన్న ఆలోచనతో నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. ఎన్నో పదవులు అలంకరించినప్పటికీ నగర అభివృద్ధి విషయంలో ఏ రోజు నిర్లక్ష్యం చూపలేదన్నారు. అందరి సమిష్టి కృషితో నగర అభివృద్ధి సాధ్యమన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ పొరుగునున్న విశాఖపట్నం కి దీటుగా మన నగరం కూడా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. అందుకు అందరి సహకారం అవసరమన్నారు. కమిషనర్ ఆర్ శ్రీ రాముల నాయుడు మాట్లాడుతూ ఇంజనీరింగ్ సిబ్బంది, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేసి నగరాన్ని అభివృద్ధి చేయాలని అన్నారు. అదేవిధంగా ప్రస్తుతం జరుగుతున్న పనులు శరవేగంగా పూర్తి చేసి ఆదర్శంగా నిలపాలన్నారు. ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్ మాట్లాడుతూ గతంలో కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరు విషయంలో ఇబ్బందులు ఎదురయ్యేవని కానీ ప్రస్తుతం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి స్వీయ పర్యవేక్షణలో బిల్లుల చెల్లింపులో జాప్యంగానీ ఇతర ఇబ్బందులుగానీ లేకుండా చూస్తున్నారన్నారు. అందువల్లనే నగరంలో కాంట్రాక్టర్ల సంఖ్య పెరిగిందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దీనివల్ల నగరానికి మంచి చేకూరాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ కే శ్రీనివాసరావు, కార్పొరేషన్ కాంట్రాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు బండారు బంగార్రాజు, విశాఖపట్నం అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రమౌళి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

నియోజవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలలో ధర్మవరం విద్యార్థుల హవా

విశాలాంధ్ర - శృంగవరపుకోట : కొత్తవలస ప్రగతి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల మైదానంలో జరిగిన ఎస్.కోట నియోజక వర్గ స్థాయిలో నిర్వహించిన వాలీబాల్, కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్, టెన్ని కొయిట్, కోకో, అథ్లెటిక్స్, యోగ, షటిల్ బ్యాడ్మింటన్, త్రో బాల్ స్కూల్ గేమ్స్ అండర్ 14, 17 బాలురు, బాలికలకు నిర్వహించిన పోటీలలో అన్ని విభాగాల లోను ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయి హవా కొనసాగించారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు మంగళవారం తెలియజేశారు. ఈ ఎంపికైన క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బంగారు ఉమామేశ్వరరావు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేస్తూ త్వరలో జరగబోవు జిల్లాస్థాయి పోటీల్లో కూడా పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. క్రీడాకారుల ఎంపికకు తర్ఫీదునిచ్చి కృషిచేసిన వ్యాయామ ఉపాధ్యాయులు పొట్నూరు శ్రీరాములు, లోకిరెడ్డి కృష్ణ, యోగ ఉపాధ్యాయిని పొట్ల కళ్యాణిలను అభినందించారు.

ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - నెల్లిమర్ల : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసు కోవాలని సర్పంచి పతివాడ అప్పన్న కోరారు. నెల్లిమర్ల మండలం కొండగుంపాంలో కార్యదర్శి కిరణ్ కుమార్ అధ్యక్షతన మంగళవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ ఈనెల 13న గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ శిబిరంలో ఏడు రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రజల ఆరోగ్యంపై వైసిపి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధవహిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడుకి మద్దతుగా కొవ్వొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర - తెర్లాం : సోమవారం అనగా అక్టోబర్ 2 వ తేదినా తెర్లం మండలం కునాయవలస పంచాయతీ, కూనాయవలస మరియు జన్నివలస గ్రామాలలో చంద్రబాబు నాయుడు కి మద్దతుగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కొవ్వొత్తులు ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమం లో తెర్లాం మండలం మాజీ ఎంపీ బోనేల సింహచలం, కర్రి సత్యం నాయుడు , పెదపోలు ఈశ్వరరావు మరియు యువ నాయకులు మరడాన రమేష్ మరియు కర్రి సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - సీతంపేట : స్థానిక ప్రభుత్వ ఐటిఐ లో ఉపాధి మరియు శిక్షణ శాఖ ఆంధ్రప్రదేశ్ వారి సూచనల మేరకు 2023 సంవత్సరం గాను సీతంపేట పార్వతీపురం మన్యం జిల్లా ఐటిఐ లో మిగిలి ఉన్న సీట్లు భర్తీ చేయుటకు నాలుగో విడత ఐటిఐ ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ఐటిఐ ప్రిన్సిపల్ ఎం గోపాలకృష్ణ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈనెల 7వ తేదీన %iti ap gov in% వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని 8వ తేదీన ప్రభుత్వ ఐటిఐ లో అభ్యర్థుల యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయడం జరుగుతుందని, 9వ తేదీన అడ్మిషన్లు అభ్యర్థులకు కౌన్సిలింగ్ నిర్వహించి సీట్లు భర్తీ చేయడం జరుగుతుంది తెలిపారు. 2 సంవత్సరాల కోర్సులు ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, మెకానిక్ మోటార్ వెహికల్, మరియు ఒక సంవత్సరం కోర్సులు గాను వెల్డర్, కోపా కంప్యూటర్, డ్రెస్ మేకింగ్ ట్రేడల్లో భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. వెరిఫికేషన్ నిమిత్తం 10వ తరగతి మార్కులు జాబితా, కుల ధ్రువీకరణ పత్రం, బదిలీ సర్టిఫికెట్, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్ అభ్యర్థులు తీసుకొని రావాలని తెలిపారు, పూర్తి వివరాలు నిమిత్తం ఇదిగో తెలిపిన ఫోన్ నెంబర్లకు కాంటాక్ట్ అవ్వాలని- 9491134464/7569062449/9948582309.

షిర్డీసాయిబాబాకు పూజలు చేసిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర - పార్వతీపురం : టీడీపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబుకు సంఘీభావాన్ని తెలియజేస్తూ, తక్షణమే బెయిల్ మంజూరు చేసి విడుదల చేయాలని, బాబుపై పెట్టినదొంగకేసులు రద్దుచేసేశక్తి ఇవ్వాలని కోరుతూ టీడీపీ నేతలు షిర్డీసాయిబాబాకు పూజలుచేసి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ జగదీష్, టీడీపి నియోజక వర్గ ఇంచార్జి విజయ్ చంద్ర,మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు ఆధ్వర్యంలో బైపాస్ రోడ్డువద్ద గల బాబా గుడిలో దర్శనం చేసుకున్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు గర్బాపు ఉదయభాను, గొట్టాపు వెంకటనాయుడు, బార్నాల సీతారాం, గుంట్రెడ్డి రవికుమార్, దొగ్గ మోహన్, కొల్లి తిరుపతిరావు, పెంకి వేణు గోపాల నాయుడు, రౌతు వేణుగోపాల నాయుడు, పోల సత్యనారాయణ, బోను దేవిచంద్రమౌళి, కోరాడ నారాయణరావు, సాల హరి బడేగౌరు నాయుడు, పెంటసత్యం నాయుడు, బుడితి శ్రీను,శ్రీరాములు, సబ్బాన శ్రీను, గొరజాన చంద్రమౌళి, టి.వెంకటరమణ, కోలా బాబు, ఎస్ భాస్కరరావు, జాగాన రవికుమార్, వంజరాపు గుంపస్వామి, తేలుశేఖర్, కొట్నానరామక్రిష్ణ నాయుడు, రెడ్డి భాస్కరరావు, యు.సూర్యనారాయణ, గరికయ్య, జగన్నాథం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సిబ్బంది పనితీరు భేష్

ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని వేపాడ బొద్దాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులుతో పాటు ఆరోగ్య సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని ఎస్ కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ప్రశంసల జల్లు కురిపించారు. మండలంలోని కొండ గంగు బూడి గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరాన్ని సందర్శించి పనితీరును పరిశీలించారు. పంచాయతీలోని అన్ని గ్రామాలలో ఇంటింటికి వెళ్లి వివిధ రోగాలకు సంబంధించి సుమారు 6వేలమందికి సర్వే చేసి రికార్డు సృష్టించారని కితాబునిచ్చారు. అలాగే ఆరోగ్య శిభిరం ద్వారా సుమారు 400మందికి వైదచికిత్సలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేసిన ఘనత వైద్యసిబ్బందికి దక్కిందన్నారు. అమాయకులైన గిరిజనుల కోసం వైద్యశిభిరం ఏర్పాటు చేయడం అందుకు సహకరించిన స్థానిక పెద్దలు సర్పంచ్ ఎంపీటీసీ సభ్యుల సహకారం అభినందనీయమన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష వంటి కార్యక్రమాన్ని రూపొందించిన గొప్ప వ్యక్తి మన సీఎం జగన్మోహన్ రెడ్డి అన్నారు. రూపాయి ఖర్చు భారం ప్రజలపై పడకుండా సంపూర్ణ ఆరోగ్యం అందించడమే జగనన్న లక్ష్యమన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, జడ్పీటీసీ ఎస్ అప్పారావు, ఎంపీడీఓ పట్నాయక్, తహసీల్దార్ ప్రసన్నకుమార్,పంచాయతీ రాజ్ జోనల్ ఇంచార్జి మెరపుల సత్యనారాయణ, నెడ్ క్యాప్ డైరెక్టర్ చలుమూరి పద్మావతి, %రావీజ% చైర్పర్సన్ మూకల కస్తూరి, మండల పార్టీ అధ్యక్షులు ముమ్ములూరి జగ్గిబాబు, వైస్ ఎంపీపీ దాయిరి ముత్యాలమ్మ,మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నిరుజోగి వెంకటరావు, సర్పంచ్ గలారి బంగారయ్య, మాజీ ఎంపీటీసీ చిరికి సత్తిబాబు, బానాది సర్పంచ్ కర్రి యశోద, వైసీపీ నాయకులు ఆవుగడ్డ వెంకటరావు, దుల్ల సన్యాసిరావు, దుల్ల నాయుడుబాబు, నౌడు శ్రీను, గండి శ్రీరామ్మూర్తి, వేచలపు రామ్మూర్తి నాయుడు, గోకేడ సత్యం నాయుడు, రావాడ వెంకటరావు, నక్క వెంకటరమణ, వర్రి సింహాద్రప్పుడు,ముమ్ములూరి వాసు, కిలపర్తి మురళీ, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తప్పు చేసిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి ప్రజాక్షేత్రంలో శిక్ష తప్పదు

నిరసన దీక్షలో నియోజకవర్గ ఇన్చార్జి కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై రాజకీయ కక్షతో తప్పుడు కేసులు పెట్టి తప్పు చేసిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి ప్రజాక్షేత్రంలో శిక్ష తప్పదని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ కోళ్ల లలితకుమారి హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్, పార్టీ నేతలు, కార్యకర్తలపై పోలీసుల దాడులు, అక్రమ అరెస్టులకు మద్దతుగా శృంగవరపుకోట నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో శృంగవరపుకోటలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట, పుణ్యగిరి రోడ్డులో లిబాబుతో నేనులి 21వ రోజు మంగళవారం చేపట్టిన దీక్షలో ఎస్.కోట, రేవల్లపాలెం, కాపుసోంపురం 2 గ్రామ టీడీపీ తెలుగు మహిళలు, నాయకులు, కార్యకర్తలు కూర్చున్నారు. చంద్రబాబు నాయుడుకి మద్దతుగా సంతకాలు చేసి, బాబుతో నేను సైతం అంటూ నల్ల బ్యాడ్జీలు ధరించి, సంఘీభావం తెలిపారు. నిరసన దీక్షలో ఉన్నవారంతా వైకాపా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా సైకో పోవాలి... సైకిల్ రావాలి... అంటూ నినాదాలు చేశారు. నిరసన దీక్షలో మాజీ ఎమ్మెల్యేతో పాటుగా ఎస్.కోట జెడ్పీటీసీ అభ్యర్థి భీశెట్టి అరుణ, టీడీపీ తెలుగు మహిళలు గొర్లె కన్నతల్లి, పొలిమెర లక్ష్మి, జ్యోతి, తధితరులు కూర్చున్నారు. ఈ సామూహిక రిలే నిరాహార దీక్షలో మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీ లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, శృంగవరపుకోట నియోజకవర్గ పరిధిలో రాష్ట్ర స్థాయి నుండి గ్రామ, వార్డు స్థాయి వరకూ గల వివిధ హోదాల్లో ఉన్న అనుబంధ కమిటీ నాయకులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియాది కీలకపాత్ర : సమచార పౌరసంబంధాల శాఖ అసిస్టెంట్ డైరక్టర్ రమేష్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియాది కీలకపాత్ర అని విజయనగరం సమచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరక్టర్ రమేష్ పేర్కొన్నారు. వినాయక చవితి పర్వదినం సందర్భంగా వాజీ చానల్ నిర్వహించిన మెగా హౌసీ విజేతల బహుమతి ప్రదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ వాజీ చానల్ గడిచిన 28 ఏళ్లుగా ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తోందని, నాణ్యమైన, నమ్మకమైన, పారదర్శక వార్తాప్రసారాలు అందించే చానల్గా గుర్తింపు పొందిందని అన్నారు. ప్రతీ ఏటా వివిధ సందర్భాల్లో మెగా హౌసీ నిర్వహించడమే గాక, సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షిస్తూ సంక్రాంతి సందర్భంగా రంగోలీ నిర్వహిస్తోందని అన్నారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతి ప్రదానం చేసి అభినందించారు. వినాయక చవితి మెగా హౌసీ విజేతలుగా నాగకుమారి, కృష్ణారావు, శివ, వరలక్ష్మీ, హిమబిందు, కె నారాయణమ్మ, దివ్య, సంధ్య నిలిచారు. ఈ కార్యక్రమంలో మహాలక్ష్మీ జ్యూయలర్ అధినేత అంకిత్, రఘు పెస్ట్ కంట్రోల్ అధినేత సంధ్య తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల ఆరోగ్యానికి రక్షగా జగనన్న సురక్ష

విశాలాంధ్ర - సీతంపేట : దేవనాపురం పంచాయతీలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వైస్ ఎంపీపీ మూటక. విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరి ఆరోగ్యం బాగుగా ఉండాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జగన్ అన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు.. దీనిని ప్రజలు సద్వినియోగపరచుకోవాలి. ఇదివరకే ఒలంటీర్ల ద్వారా మీ ఇళ్లకు వచ్చి చేపట్టిన ఆరోగ్య సర్వే ప్రాప్తికి సచివాలయాల వద్ద ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం జరుగుతుంది. మీ ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన వైద్య సేవలు సమకూర్చడంతో పాటు మెరుగైన వైద్యానికి అవసరమైన ఆర్థిక తోడ్పాటు కూడా ఆరోగ్యశ్రీ ద్వారా అందించేందుకు జగనన్న ముందున్నారు.. ఈ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగపరచుకోవాలని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గీతాంజలి, తాసిల్దార్ నరసింహమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సింహాచలం, ఎంపీపీ ప్రతినిధి మూటక రామారావు, ఈవోపీఆర్ కే సత్యం, వైద్య అధికారులు, సర్పంచ్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని ఇంజనీరింగ్ విద్యార్థి మృతి

విశాలాంధ్ర - బొబ్బిలి : మండలం మెట్టవలస గ్రామం బస్ స్టాప్ వద్ద రాంబద్రపురంం నుండి బొబ్బిలి వైపు వెళ్తున్న లారీ ఢీకొన్నన సంఘటనలో పారాది గ్రామానికి చెందిన పేకేటి ధర్మ తేజ (23) బొబ్బిలిలో మోటార్ సైకిల్ ఫైనాన్స్ డబ్బులు చెల్లించి తిరిగి ప్రయాణంలో సొంత గ్రామం పారాది గ్రామానికి మోటార్ సైకిల్ పై వెళుతుండగా మెట్టవలస బస్ స్టాప్ వద్ద లారీ ఢీకొనడం తో తలకు తీవ్ర గాయం కావడంతో 108 వాహనంలో బొబ్బిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించార్ను. ప్రభుత్వ వైద్యులు ప్రథమ చికిత్స అందించి పరిస్థితి విస్మయంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం విజయనగరం మహారాజ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ప్రమాద సంఘటనపై ఎస్ఐ సత్యనారాయణ కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బొబ్బిలి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ ధర్మ తేజ మృతి చెందడంతో పారాది గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడు తల్లి గ్రామంలో ఆశ వర్కర్ గా విధుల నిర్వర్తిస్తుంది. ప్రమాద సంఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు విలేకరులకు తెలిపారు.

పరజపాడు గ్రామం వద్ద ఏనుగుల గుంపు

విశాలాంధ్ర - పార్వతీపురం/బెలగాం : ఏనుగుల గుంపు జియ్యమ్మవలస మండలం పరసపాడు గ్రామం వద్దకు చేరిందని జిల్లా అటవీ అధికారి జిఎపి ప్రసూన తెలిపారు. గత వారం రోజులుగా రామినాయుడువలస గ్రామం వద్ద ఉన్నాయని అచ్చట నుండి పరజపాడు గ్రామం వద్దకు చేరాయని చెప్పారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పరజపాడు గ్రామం చుట్టుపక్కల గ్రామాలు నీచువలస, దట్టివలస, లక్ష్మీపురం, కుంతల తిరువాడ, తుమ్మల దంతివలస, చింతల బెలగాం, రాజీపేట, పెద మేరంగి, సింగనాపురం, పెదకుదమ, చినకుదమ, పిప్పలభద్ర, ఇటుక, బొమ్మిక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు. ఒంటరి ఏనుగు హరి పాత దుగ్గి ముంపు ప్రాంతంలో ఉందని పేర్కొంటూ చుట్టు ప్రక్కల గ్రామాలు దుగ్గి, కళ్ళికోట, గుణానుపురం, అర్తాం, పెదవలస, చిన్నవలస, గునానపురం వలస, నిమ్మలపాడు, బాసంగి, వెంకటాపురం, బిత్రపాడు, దలాయిపేట, తోడుము, మార్కొండపుట్టి, చంద్రంపేట, పరశురాంపురం, గుంప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాత్రి వేళల్లో, వేకువ జామున ఆయా ప్రాంతాలలో ప్రజలు సంచరించరాదని ఆమె సూచించారు. ఏనుగుల సంచారంపై నిర్దిష్ట సమాచారం ఉంటే అందించాలని ఆమె కోరారు. రామినాయుడు వలసలో పంట నష్టం, ఏనుగుల సమాచారానికి వివరాలు ఉంటే బోరి బీట్ ఆఫీసర్ ఎం. కిరణ్ (9440595181), పార్వతీపురం బీట్ ఆఫీసర్ కృష్ణ (8790418198), ట్రాకర్ చంద్ర శేఖర్ (9398452958) కు సంప్రదించాలని ఆమె తెలిపారు.

సిరిమాను సంబరాలకు అక్టోబరు 4వ తేదీ పందిరిరాటతో అంకురార్పణ

విశాలాంధ్ర - విజయనగరం : నగరంలో అక్టోబరు 29 నుంచి 31 వరకు నిర్వహించనున్న శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను ఉత్సవాలకు అక్టోబరు 4వ తేదీ బుధవారం ఉదయం పందిరిరాట కార్యక్రమంతో అంకు రార్పణ చేయనున్నట్లు ఆలయ ఇ.ఓ. కె.ఎల్.సుధారాణి తెలిపారు. ముందుగా బుధవారం ఉదయం 8.30 గంటలకు దీక్షధారణ కార్యక్రమం చదురుగుడి ఆలయం వద్ద జరుగుతుందని, అనంతరం 9.30 గంటలకు చదురు గుడి వద్ద, 11.00 గంటలకు వనంగుడి వద్ద పందిరిరాట కార్యక్రమం ఆలయ సంప్రదాయాల మేరకు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి భక్తులు, నగర ప్రజలు పాల్గొనాలని కోరారు.

లారీ ఢీకొట్టిన ఘటనలో మహిళ మృతి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : లారీ వెనుకనుంచి ఢీ కొట్టిన ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందిన విషాద సంఘటన ఎస్.కోట మండలం, భవానీనగర్ గ్రామంలోని విశాఖ-అరకు ప్రధాన రహదారిలో చోటు చేసుకుంది. ఎస్.కోట మండలం భవానినగర్ గ్రామానికి చెందిన దొడ్డి అచ్చియ్యమ్మ (57) అనే మహిళ మంగళవారం తెల్లవారుజామున ప్రధాన రహదారిపై నడిచి వెళ్తుండగా వెనుక నుండి అతివేగంగా లారీ వచ్చి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలు భర్త తాతారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సబ్ ఇన్స్పెక్టర్ జె. తారకేశ్వ రరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నారు. కాగా అచ్చియమ్మ మృతదేహాన్ని ఎస్.కోటలోని ప్రాంతీయ ఆసుపత్రిలో గల మార్చురీకి తరలించారు.

పంటల్లో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి

విశాలాంధ్ర - సీతంపేట : ఎన్జీరంగా వ్యవసాయ పరిశోధన స్థానం సీతంపేట వారి ఆధ్వర్యంలో శ్రీకాకుళం ఉమ్మడి జిల్లా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) వారి సహకారంతో వీరఘట్టం మరియు సీతంపేట మండలాల్లో ఔత్సాహిక రైతులు సాగు చేస్తున్న గిరిజన ప్రాంతాల్లో పండించే వరి, చిరుధాన్యాలు, పత్తి పంటల్లో అధిక దిగుబడులు పొందుటకు మరియు నాణ్యమైన సాగు చేయుటకు శాస్త్రవేత్తలు రైతులకు శిక్షణ కార్యక్రమం ద్వారా పలు మెలకు వలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ఆత్మ డైరెక్టర్ డాక్టర్ రామ చంద్ర రావు, ఏడిఏ కే కృష్ణారావు, మన్యం జిల్లా వ్యవసాయ అధికారి శారద, పాలకొండ ఏ డిఏ రత్నకుమారి, శాస్త్రవేత్త షణ్ముఖరాజు ఉన్నారు.

గ్రామ శ్రేయోభిలాషులు ఫ్లెక్సీ ఆవిష్కరణ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : గ్రామ శ్రేయోభిలాషులు శృంగవరపు కోట గ్రామపంచాయతీ నూతన ఫ్లెక్సీని ఓటరు వేదిక ప్రతినిధులు, వేమలివీధి యువకులు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేదిక వ్యవస్థాపకులు డి. సూర్యరావు మాట్లాడుతూ మహాత్మాగాంధీ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో పెకిలించి తన ఆయుధం అయినటువంటి సత్యాగ్రహము సహాయ నిరాకరణ ద్వారా ఈ దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చారన్నారు. గాంధీ కోరుకున్నది పరిపాలన వికేంద్రీకరణ, స్థానిక ప్రభుత్వాలకు అధికారాలు, ప్రభుత్వ పాలనలో ప్రజల భాగస్వామ్యం, అవినీతి రహిత సమాజం, గ్రామాల స్వచ్ఛత, మద్యరహిత సమాజం అని గుర్తు చేశారు. గాంధీ సిద్ధాంతాలు, ఆశయాలు, భావాలను ప్రపంచ దేశాలు అనుసరిస్తున్నాయని తెలిపారు. మనందరం మహాత్మాగాంధీ బాటలో ప్రయాణం చేయడంలో భాగంగానే 'గ్రామ శ్రేయోభిలాషులు' నూతన బ్యానర్ను ఆవిష్కరించామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వేదిక ప్రతినిధులు రిటైర్డ్ తహశీల్దార్ వి.సన్యాసప్పుడు, సిహెచ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఓగా కృష్ణ మహేష్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - సీతానగరం : మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కృష్ణ మహేష్ రెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. కడప జిల్లాకు చెందిన మహేష్ రెడ్డి గ్రూప్-1అధికారిగా ఎన్నికైన తరువాత మొదటి సారి సీతానగరం ఎంపిడిఓగా జాయిన్ అయి ఆరునెలలు శిక్షణకు వెళ్ళారు. శిక్షణ పూర్తిచేసుకొని తిరిగి మంగళవారం నాడు బాధ్యతలను ఇంతరకు ఇంచార్జి ఎంపిడిఓ గా పనిచేసిన ఎం ఎల్ ఎన్ ప్రసాద్ నుండి స్వీకరించారు. ఇక నుండి మండల పరిషత్ పరిపాలన అధికారిగా ప్రసాద్ యథావిధిగా పనిచేయనున్నారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎంపిడిఓ రెడ్డి బుదవారం జరుగనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంగూర్చి సచివాలయం సిబ్బంది, వైద్య ఆరోగ్యసిబ్బందితో సమీక్ష చేశారు. ఆయనను ఈఓపిఆర్డీ వర్మ, మండల పరిషత్ సిబ్బంది కలిసి పలు అంశాలపై మాట్లాడారు.

సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా

మండల సమావేశంలో ఎమ్మెల్సీ రఘురాజు

విశాలాంధ్ర - జామి : మండలంలో పలు సమస్యలపై సభ్యులు తెలియజేసిన అంశాలను తాను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు హామీ ఇచ్చారు. మంగళవారం జామి మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సాధారణ సమావేశం ఎంపీపీ ఎస్. అరుణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ శాఖల వారీగా అధికారుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం సభ్యులతో నేరుగా వారి సమస్యలపై మాట్లాడారు. వచ్చే సమావేశానికి తగిన పరిష్కారం చూపిస్తామని ఆయన తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని అమలు చేస్తుందని, దీనిపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించే బాధ్యత మీపై ఉందని ఆయన అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు . ఈ కార్యక్రమంలో పలు నిర్ణయాలను తీసుకుంటూ అధికారులు ప్రతిపాదించిన అజెండాకు సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గొర్లెసరయు, వైస్ ఎంపీపీలు గేదల వెంకట్రావు, ఎన్నింటి విజయలక్ష్మి, ఎంపిటిసిలు, సర్పంచులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఉదయపురంలో నాలుగు రోడ్ల నిర్మణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - కురుపాం : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మండలం లోని ఉదయపురం పంచాయతీ లో మంజూరైన నాలుగు రహదారుల నిర్మణానికి మాజీ ఉపముఖ్యమంత్రి ,ఎమ్మెల్యే పాముల. పుష్పశ్రీవాణి మంగళవారం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభం చేశారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉదయపురం కోలనీ-దాసుగూడ (8లక్షలు)కాకితాడరోడ్-జురిడిగూడ (24లక్షలు-2.8కిలోమీటర్ల) కొత్త గూడ-మల్లుగూడ (8లక్షలు..1కిలోమీటర్) కొత్త గూడ-కంటుగూడ (23 లక్షలు..2.7కిలోమీటర్ల) మొత్తం 63 లక్షలతో 7 కిలోమీటర్ల రహదారి నిర్మాణం చేపట్టనున్న ట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ శెట్టి పద్మావతి, జడ్పీటీసీ సుజాత, మండల కన్వీనర్ గౌరీశంకర్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టడం పద్ధతి కాదు

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : 14 ఏళ్ల పాటు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు ముఖ్యమంత్రిగా పనిచేసిన నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసుల్లో అరెస్టు చేసి జైలుకు పంపడం ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పద్ధతి కాదని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకి నిరసనగా మంగళవారం శృంగవరపుకోటలోని ఆకుల డిపో వద్ద టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ ఆధ్వర్యంలో నియోజకవర్గ తెలుగుదేశం కార్యకర్తలు, సీనియర్ నాయకులు రిలే నిరాహారదీక్షలో కూర్చున్నారు. అనంతరం గొంప క్రిష్ణ మాట్లాడుతూ రాష్ట్రానికి 14 సంవత్సరాలు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుపై ఏమాత్రం సంబంధంలేని స్కిల్ డెవలప్మెంట్ కేసులో జగన్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపడం పద్ధతి కాదన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టును ప్రపంచ వ్యా ప్తంగా తెలుగు ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారని, త్వరలోనే ఆయన కడిగిన ముత్యంలా బయటకు వస్తారని క్రిష్ణ తెలిపారు. ఈ రిలే నిరాహారదీక్షలో సీనియర్ నాయకులు రవికుమార్, గొంప వెంకటరావు, గౌరపల్లి రాము, రాయవరపు చంద్రశేఖర్, జుత్తాడ రామసత్యం, గుమ్మడి వాణి భారతి, ఆదారి ఉమామహేశ్వరరావు, గనివాడ సన్యాసినాయుడు, కోరుకొండ శ్రీనివాసరావు, పెదిరెడ్ల శంకరావు, ఎర్రినాయుడు, బంగారి నాయుడు, గొర్లె నాగరాజు, ఇందుకూరి శ్రీనిరాజు, వర్మ రాజు, బాదిరెడ్డి సన్యాసినాయుడు, సేనాపతి గణేష్, శృంగవరపుకోట నియోజకవర్గంలో ఉన్న రాష్ట్ర స్థాయి, టీడీపీ విశాఖ పార్లమెంటరీ, నియోజకవర్గ పరిధిలో ఉన్న టీడీపి నాయకులు, ఐదు మండలాల మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, వివిధ హోదాల్లో గల మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, తెలుగుయువత, తెలుగుమహిళా, తెలుగురైతు, క్లస్టర్, యూనిట్ ఇంఛార్జిలు, బూత్ కోఆర్డినేటర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, వివిధ హోదాల్లో ఉన్న అనుబంధ నాయకులు, టీడీపీ అభిమానులు, యువత, మహిళలు పాల్గొన్నారు.

కార్పోరేట్ అనుకూల వ్యవసాయ చట్టాలు రద్దు చేయాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జిల్లా సంయుక్త కిసాన్ మొర్చా, రైతు, కార్మిక సంఘాల పిలుపులో బాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా మరియు రాస్తారోకో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కిషన్ మోర్చా జిల్లా కన్వీనర్ బి.రాంబాబు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకి సురేష్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేగల అప్పలరాజు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పురం అప్పారావు మాట్లాడుతూ రైతు వ్యతిరేక, కార్పోరేట్ అనుకూల వ్యవసాయ చట్టాలు రద్దు చేసి రైతులకు స్వామినాథన్ కమిటీ సిఫార్సులకు అనుగుణంగా మద్దతు ధరనిర్ణయించి చట్టం చేసి అమలు కోసం దేశవ్యాప్త రైతు ఉద్యమం లోభాగంగా ఉత్తర ప్రదేశ్ లో లకింపూర్ కేర్ ఘటనలో రైతులు శాంతి యుతంగా నిరశన ర్యాలీపై హెూం శాఖ సహాయక శాఖ మంత్రి కొడుకు ఆశీస్ మిశ్రా తన కాన్వాయ్ రైతన్నలను తొక్కించి రైతులపై కాల్పులు జరిపి రైతుల ప్రాణాలను మరియు పాత్రికేయుడుని బలి తీసుకున్న ఘటనకు బాధ్యుడైనమంత్రి కుమారుడు నీ శిక్షించాలని, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిని బర్త్ రఫ్ చేయనందుకు సంఘటన జరిగినఅక్టోబర్ 3న నిరసనగా దేశవ్యాప్తంగా బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వ నిరంకుశ పాలన విధానాలకు వ్యతిరేకంగా బ్లాక్ డే నిర్వహిస్తున్నందున రైతులు, వ్యవసాయ కూలీలు కార్మికులు, సామాన్య ప్రజల సమస్త ప్రయోజనాలను నరేంద్ర మోడి ప్రభుత్వం కార్పొరేట్లకు కట్టబెట్టడాన్ని నిరసిస్తూ అక్టోబర్ 3 న బ్లాక్ డే సందర్భంగా "క్విట్ కార్పొరేట్- దేశ్ బచావో" నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకులలోని లక్షల కోట్ల రూపాయలను కార్పొరేట్లకు ఉదారంగా అందజేస్తూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి ఈ 9 సంవత్సరాల కాలంలో దాదాపు రూ. 16 లక్షల కోట్ల రుణాలను రైటాఫ్ పేరుతో రుణమాఫీ చేసింది అలాగే ఉద్దీప పథకాలపేరుతో మరో 10 లక్షల కోట్ల రూపాయలు కార్పొరేట్లకు రుణాలను ఇచ్చింది, వ్యవసాయ సంక్షోభం ఫలితంగా అప్పుల ఊబిలో కూరుకు పోయి ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల రుణాలు మాఫీ చేయడానికి మోడీ ప్రభుత్వానికి చేతులు రావడం లేదన్నారు. మరోవైపు కార్మికులు బ్రిటిష్ కాలం నుండి పోరాడి 44 కార్మిక చట్టాలను కార్మికుల సాధించుకుంటే ఆ కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లగా మార్చి కార్మికులను యజమానులకు కట్టు బానిసలుగా మార్చేందుకు ఈ పోడులను తీసుకువచ్చింది అన్నారు మోడీ ప్రభుత్వం ఈ ఫలితంగా బలహీన వర్గాల ప్రజల ఉపాధికి నష్టం జరుగుతుందని, కార్పొరేట్లకు లాభాలు పెంచి ప్రజల సంపదలు లూటీ చేస్తున్న కార్పొరేట్లను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జి.శ్రీనివాస్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి,రాకోటి రాములు కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి, వి.లక్ష్మీ, సిపిఎం నాయకులు రెడ్డి శంకర్రావు జగన్మోహన్, బి.రమణ తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఆర్థిక ప్రగతికి నేషనల్ లైవ్ స్టాక్ పథకం దోహదం

విశాలాంధ్ర - విజయనగరం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త సారథ్యంలో అమలు చేస్తున్న నేషనల్ లైవ్ స్టాక్ పథకం రైతుల ఆర్థిక ప్రగతికి ఎన్నో విధాలుగా దోహదం చేస్తుందని, సరళీకృత వాణిజ్య, వ్యాపార విధానాలను అలవర్చుతుందని వ్యవసాయ అనుబంధ రంగాల ఉన్నతాధికారులు, సహకార సంఘాల ఛైర్మన్లు, సబ్జెక్టు నిపుణులు పేర్కొన్నారు. నేషనల్ లైవ్ స్టాక్ పథకం అమలు తీరు తెన్నులు, ప్రయోజనాలు తదితర అంశాలపై జిల్లాలోని రైతులకు విస్తృత అవగాహన కల్పించే నిమిత్తం పశు సంవర్థక శాఖ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ గేదెల వెంకటేశ్వరరావు, పశుగణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బెల్లాన బంగారు నాయుడు, గొర్రెలు, మేకలు పెంపకందారుల జిల్లా సహకార యూనియన్ ఛైర్మన్ మన్యాల కృష్ణ, ఆయా సంఘాల సభ్యులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పశు సంవర్థక శాఖ సంయుక్త సంచాలకులు డా. ఎ. విశ్వేశ్వరరావు పథకం తాలూక ప్రయోజనాలను, విధి విధానాలను, ఒక్క రోజు శిక్షణ ముఖ్య ఉద్దేశాలను, లక్ష్యాలను వివరించారు. కేంద, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ప్రయోజనార్థం అందుబాటులోకి తీసుకొచ్చిన నేషనల్ లైవ్ స్టాక్ పథకం ద్వారా వీలైనంత మందికి ఆర్థిక ఫలాలు అందజేయటమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. 2026-27 వరకు ఈ పథకం అమల్లో ఉంటుందని రూ.20 లక్షల నుంచి రూ.కోటి వరకు యూనిట్ల కొనుగోలుకు, వ్యాపార నిర్వహణకు ప్రభుత్వం 50 శాతం రాయితీతో కూడిన ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ గేదెల వెంకటేశ్వరరావు, పశుగణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బెల్లాన బంగారు నాయుడు, గొర్రెలు, మేకలు పెంపకందారుల జిల్లా సహకార యూనియన్ ఛైర్మన్ మన్యాల కృష్ణ రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా మరింత ఎదగాలని ఆకాంక్షించారు. వ్యాపార లక్షణాలను అలవర్చుకొని భవిష్యత్తరాల వారికి మార్గదర్శ కులుగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందించే రాయితీని ఇంకా పెంచాలని, బ్యాంకులు సరళతర రీతిలో రుణాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పశు సంవర్థక శాఖ డీడీ వై.వి. రమణ, ఇతర వైద్యులు, సబ్జెక్టు నిపుణులు పలు అంశాలపై రైతులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పశు సంవర్థక శాఖ జేడీ డా.ఎ. విశ్వేశ్వరరావు, డీడీ డా.వై.వి. రమణ, ఎల్డీఎం శ్రీనివాసరావు, పశు వైద్యులు డా. లీలయ్య, డా. దామోదర్, డా. మహాలక్ష్మి, యువ శాస్త్రవేత్త సతీష్, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, వివిధ సంఘాల సభ్యులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

తెగుళ్ళు నివారణకు పలుపత్ర ద్రావణం తయారీ

విశాలాంధ్ర - వేపాడ : వరిలో తెగుళ్ళు, వంటను ఆశిస్తున్న పురుగుల నివారణకు మండలం లోని కుమ్మపల్లి గ్రామంలో మంగళవారం రైతుల సమక్షంలో పలుపత్ర ద్రావణం తయారీపై అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయం మండల యాంకర్ కె.సన్యాసమ్మ మాట్లాడుతూ పలుపత్ర ద్రావణం తయారీ కోసం రెండు కేజీలు చొప్పున వేపాకులు, కానుగ ఆకులు, 4 కేజీల తూటికాడ ఆకులు, రెండేసి కేజీల చొప్పున సీతాఫలం,ఆముదం, ఉమ్మెత్త ఆకులు,రెండేసి కేజీల చొప్పున మారేడు, వెల్లుల్లి, పచ్చిమిరప కాయలు, రెండేసి కేజీల చొప్పున నల్లేరు, కలబంద, పొగాకు రద్దు, 180 లీటర్ల నీటిని సిద్ధం చేసుకొని వీటన్నిటిని ముద్దగా దంచి 200 లీటర్ల నీరును పట్టే డ్రమ్ములో 180 లీటర్ల నీటిని వేసి 24 గంటల పాటు ఊరబెట్టాలి. ఒక వేళ ముద్దగా చేయకుంటే ముక్కలుగా చేసినట్లు అయితే ఐదు నుండి ఏడు రోజులు ఊరబెడితే అది ద్రావణంగా మారు తుందన్నారు. దీనిని ఒక ఎకరానికి 10లీటర్ల పలుపత్ర ద్రావణాన్ని 100 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేస్తే రసం పీల్చే పురుగులు, దోమలు, చిన్న, పెద్ద పురుగులు వరిలో వచ్చే పొడ తెగులు పూర్తిగా నశిస్తాయన్నారు.

తాటిపూడి కళాశాలలో ఖాళీగా ఉన్న మహిళా గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రిన్సిపాల్ శారదాబాయ్

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాల (బాలికలు) తాటిపూడిలో ఖాళీగా ఉన్న భౌతిక శాస్త్రము, రసాయనిక శాస్త్రము, సంస్కృత సబ్జెక్టులు బోధించుటకు అతిథి అధ్యాపకులు (గెస్ట్ లెక్చరర్స్) పోస్టులకు తాత్కాలిక ప్రాతిపదికన నియమించుటకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు, ఆసక్తిగల మహిళా అభ్యర్థులు సంబంధిత అర్హత గల ధృవీకరణ పత్రాలను తాటిపూడి, జూనియర్ కళాశాల కార్యాలయానికి 06-10-23వ తేదీ సాయంత్రం 4.00 గంటల లోగా అందజేయవలసినదిగా ప్రిన్సిపాల్ శారదాబాయ్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఇందుకుగాను దరఖాస్తు చేసుకునే మహిళా అభ్యర్థులు ఎటువంటి వివరాలకైనా ఫోన్ నెంబర్ 8712625071ని సంప్రదించాలని ప్రిన్సిపాల్ శారదాబాయ్ పేర్కొన్నారు.

సుపథ పోటీల్లో సోంపురం విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - వేపాడ : నియోజక వర్గం లోని లక్కవరపు కోటలో ఈనెల 2న జరిగిన సుపథ పోటీల్లో మండలంలోని సోంపురం హై స్కూలు విద్యార్థులు 11మంది పాల్గొనగా పద్య పఠనం, శ్లోకం, రామాయణం క్విజ్ పోటీల్లో ప్రతిభ చూపిన ధనుశ్రీ, దిలీప్, హానిలు నాలుగు బహుమతులు సాధించారు. వీరికి పాఠశాల స్థాయిలో వి.జగన్నాథం మాస్టారు ఎస్కార్టుగా వ్యవహరించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. అలాగే మంగళవారం విజేతలైన విద్యార్థులను ఉపాధ్యాయులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశీలన

విశాలాంధ్ర - బలిజిపేట/బెలగాం : బలిజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జాతీయ నాణ్యతా ప్రమాణాలు పరిశీలన (ఎన్.క్యూ.ఎ.ఎస్) బృందం మంగళవారం సందర్శించినట్లు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహన్ రావు పిహెచ్సి సందర్శనలో భాగంగా తెలిపారు. నేషనల్ హెల్త్ సిస్టమ్ రిసోర్స్ కేంద్రం నుండి డాక్టర్ నితిన్ దత్ భరద్వాజ్, డాక్టర్ నిమిత్ ఎస్ కుబావత్ లు వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జాతీయ నాణ్యతా ప్రమాణాలు ఏ మేరకు అమలు జరుగుచున్నవి, సిబ్బంది నైపుణ్యత తదితర అంశాలపై పరిశీలించుటకు సందర్శించారన్నారు. ఈ మేరకు డిఐఒ వారితో సమీక్షించారు. ఈ బృందం పిహెచ్సి లో ప్రసూతి గది, ల్యాబ్, వార్డు, ఫార్మసీ, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ జరుగుతున్న తీరు మొదలగునవి నిశితంగా తనిఖీలు జరిపి, సంబంధిత రికార్డులు పరిశీలించారన్నారు. ప్రతీ రోజు నమోదు అవుతున్న ఓ.పి, ఐపి రోగులు, ప్రసవాలు, నిర్ధారణ పరీక్షలు, మందులు వినియోగం వాటి నిర్వహణ రికార్డులు, ఆసుపత్రి పరిసరాలు మొదలగునవి తనిఖీలు జరిపి తదనుగుణంగా (గ్రేడింగ్(పర్సంటేజ్) ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ సందీప్, వైద్య సిబ్బంది ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

మరోయువకునికి తీవ్రగాయాలు

విశాలాంధ్ర - సీతానగరం/బెలగాం : రోడ్డు ప్రమాదంలో లారీ మోటార్ సైకిల్ ఢీకొని యువకుడు మృతి చెందగా, మరో యువకునికి గాయాలయ్యాయి.వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పెదబోగిలి గ్రామానికి చెందిన యజ్జల బుజ్జి (45) పెదభోగిలి గ్రామానికి చెందిన మర్రి బాలరాజు (ఫోటోగ్రాఫర్) తో కలిసి ద్విచక్ర వాహనంపై కొమరాడ గురుకుల పాఠశాలలో చదువుతున్న తనకుమార్తెను చూడటానికి మంగళ వారం మధ్యాహ్నం బయలుదేరారు. మరిపివలసగ్రామంలో రాష్ట్రీయరహదారిపై పార్వతీపురం నుండి బొబ్బిలివైపు వస్తున్న లోడులారీ ఢీకొన్నసంఘటనలో బుజ్జి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా,బాలరాజు చేయివిరగడంతో పాటు తీవ్ర గాయాలయ్యాయి. ఢీకొట్టిన లారీ ఆపకపోగా స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సీతానగరం పోలీసులు సీతానగరంలోపట్టుకున్నారు. మృతుని భార్య భారతి ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.లారీ ఓవర్ స్పీడ్ గా రావటమే తన భర్త మృతికి కారణమని తన పిర్యాదులో భారతి తెలిపింది. దీంతో సంఘటన జరిగిన వెంటనే ఎస్ఐ నీలకంఠం, ఏఎస్ఐ శ్రీనివాసరావు వారి సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని, దెబ్బలు తిన్న బాలరాజును పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు.మృతదేహానికి శవపంచనామా ఆసుపత్రి వద్దనే నిర్వహించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నీలకంఠం తెలిపారు. మృతుడు బుజ్జి గతంలో రిక్షాకార్మికుడుగా పనిచేసి ఇటీవల ఉపాధినిమిత్తము భార్యతో కలిసి మూడునెలలు క్రితం వలస వెళ్ళాడు. రెండు రోజుల క్రితం పిల్లలను చూడటానికి స్వగ్రామానికి విచ్చేశారు. మృతునికి భార్య,ఇద్దరు కుమార్తెలు ఉండగా ఒకరు కొమరాడలో, మరొకరు గరుగుబిల్లి ఎస్సీగురుకుల పాఠశాలలో చదువుతున్నట్లు తెలిపారు. చిన్నకుమార్తెను బుజ్జి, పెద్దకుమార్తెను అతనిభార్య భారతి చూడటానికి బయలుదేరారు. ఇంతలోనే బుజ్జి రోడ్డు ప్రమాదంలో మరణించిన సంగతి తెలుసుకొని బార్య భారతి, పిల్లలు అక్షయ, అమూల్యలతో పాటు బంధువులు రోదన చెప్పలేనిది.రోడ్డు ప్రమాదంలో మృతుని మరణవార్త తెలుసుకున్న వెంటనే పెదబోగిలిలో కూడా విషాద ఛాయలు నెలకొన్నాయి. పోస్ట్ మార్టం పూర్తయ్యాక మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అందజేసారు.

జగనన్న గెలుపే లక్ష్యం : ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య

విశాలాంధ్ర - గంట్యాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అనేక రకాలైనటువంటి సంక్షేమ పథకాలను ఎంపీపీ జడ్పిటిసి వైయస్ఆర్సీపీ నాయకులు వైసీపీ కన్వీనర్లు కార్యకర్తలుప్రజల వద్దకు తీసుకుని వెళ్లి వారికి వివరించి జగనన్న గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కొండతామరావు పల్లి కళ్యాణమండపంలో మంగళవారం జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అప్పల నరసయ్యమాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాలంటీర్ సచివాలయ వ్యవస్థలు ప్రవేశపెట్టి ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన నవరత్నాలను నేరుగా ప్రజల వద్దకు చేరవేశారన్నారు ఈనెల 11వ తేదీ నుంచి గ్రామాల్లోకి వెళ్లి ఆంధ్రప్రదేశ్ కు జగనన్న ఎందుకు కావాలంటే కార్యక్రమం గురించి ప్రజలకు వివరించాలన్నారు అర్హత ప్రామాణికంగా తీసుకొని వివక్ష చూపించకుండా లంచాలకు తొవ లేకుండా సంక్షేమ ఫలాలు అందించడం వలన ప్రజల యొక్క దీవెనలు మన వైపు ఉన్నాయని అన్నారు. చంద్రబాబు మోసపూరిత విధానాలను స్కిల్ డెవలప్మెంట్ లో మోసం చేసి దబ్బులు దోచుకున్న విధానాన్ని ప్రజలకు క్లుప్తంగా వివరించాలని అన్నారు. చంద్రబాబు సొంత పత్రికలు లో తనకు నచ్చినట్లు రాయించు కుంటుంటారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పి. హైమావతి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పి. జైహింద్ కుమార్ జడ్పిటిసి సభ్యులు వి.నరసింహమూరి ఏఎంసీ చైర్మన్ వి.ముత్యాల నాయుడు వైసిపి సీనియర్ నాయకులు నారాయణ మూర్తి రాజు వైయస్సార్ మండల పార్టీ నాయకులు రంది రామనాయుడు సోషల్ మీడియా కోఆర్డినేటర్ నారాయణమూర్తి పిఎసిఎస్ అధ్యక్షులు కృష్ణ సర్పంచ్ కోడెల ముత్యాల నాయుడు. ఎంపిటిసి ఎర్ర అప్పారావు కోడెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సీతంలో నూతన ఆవిష్కరణలకు స్ఫూర్తి అనే అంశం పై ఒక రోజు సెషన్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఇండక్షన్ ప్రోగ్రాంలో భాగంగా "నూతన ఆవిష్కరణలకు స్ఫూర్తి "అనే అంశం పై ఒకరోజు సెషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్, గాయత్రి విద్యా పరిషత్ విశాఖపట్నంకు చెందిన డాక్టర్ రవిశంకర్ సరిపల్లె విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మొదటి సంవత్సరం నుంచే స్టార్టప్ కంపెనీలను ప్రారంభించాలని ఆలోచించడం ద్వారా వారి ఇంజనీరింగ్ విద్యను ప్రారంభించాలి" అని, గాయత్రి విద్యా పరిషత్ విద్యార్థులు తమ స్టార్టప్ కంపెనీలను ప్రారంభించి తమ జీవితం లో ఎలా విజయం సాధించారో ఉదాహరణగా చెప్పారు.సమీప భవిష్యత్తులో కృత్రిమమేదస్సు కీలక పాత్ర పోషిస్తుందని, సాంకేతికతలో ప్రతి నిమిషం విప్లవం జరుగుతోందని ఆయన విద్యార్థులకు సూచించారు. ప్రస్తుతం డిజైన్ థింకింగ్లో ఉద్యోగాలు ఎక్కువగా అందు బాటులో ఉన్నాయని వాటికి సంసిద్ధం కావాలని ఈ సందర్భంగా విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామ మూర్తి, ప్రథమ సంవత్సరం విభాగాధిపతి కె.శ్రీలత, అధ్యాపకులు, ప్రథమ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రన్న అవినీతి చేసే మనిషి కాదు : రౌతు కామునాయుడు

విశాలాంధ్ర - చీపురుపల్లి : చంద్రన్న అవినీతి చేసే మనిషి కాదని చీపురుపల్లి మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు రౌతు కామునాయుడు అన్నారు. ఈ సందర్భంగా కామునాయుడు మాట్లాడుతూ చంద్రబాబు 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో అవినీతి మచ్చలు లేకుండా పరిపాలన చేసిన వ్యక్తి అని కొనియాడారు. తండ్రి పదవి అడ్డుపెట్టుకుని అవినీతి చేసినట్టుగా అందరూ అలానే చేస్తారు అని జగన్ అనుకోవడం పొరపాటు అని అన్నారు. మంగళవారం చీపురుపల్లిలో రిలే నిరాహార దీక్షలో గరివిడి మండలం బిజి పాలెం గ్రామ నాయకులు కోండ్రు లక్ష్మణరావు, దాసరి వెంకన్న, పుర్రి రమేష్, యలమంచిలి బాలకృష్ణ, కడుపుట్ల అసిరియ్య, కోండ్రు రమణ, దిండి వెంకటరావు, తేగల శంకర్ రావు, దిండి శంకర రావు, పుర్రి సూరమ్మ, సప్ప రమణమ్మ, కోండ్రు విజయ లక్ష్మి, బందవు జయలక్ష్మి, బోను రాముడమ్మ, సప్ప సుశీల, యలమంచిలి నరసమ్మ, దాసరి గౌరి, బంధవు అంజిలమ్మ, కడుపుట్ల రంగయ్య, కోండ్రు సూర్యారావు, పుర్రి గౌరి, కోండ్రు లక్ష్మణ, యకల వాసు బాబు, స్వామి బాబు, పడాలి హరి, ముద్దాడ యల్లరావు, కొండ్రు ఆనంద్, తదితరులు దీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో గరివిడి మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మహంతి రమణ మూర్తి, విజయనగరం జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు వెంపడాపు రమణ మూర్తి, మహంతి అప్పలనాయుడు, దన్నాన సూరవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

340 మందికి ఆరోగ్య తనిఖీలు

విశాలాంధ్ర - కొత్తవలస : పీహెచ్సి వియ్యంపేట పరిధిలో గల వీరభద్రపురం సచివాలయం లో జగనన్న సురక్ష ఉచిత మెగా వైద్యశిభిరం లో 340 మందికి తనిఖీలు చేసినట్లు వైద్యాధికారి డా "ఇ. గోపాలకృష్ణ తెలిపారు. డా 'వై ఎస్. ఆర్. కంటి వెలుగు కళ్లద్దాలు 5 మందికి నెక్కల నాయుడు అందించారు.జనరల్ ఓపీ -161మందికి, గైనిక్ 61 మందికి, చిన్న పిల్లలు(పీడియాట్రిక్) 53 మందికి, కంటి తనిఖీలు 65 మందికి తనిఖీ చేసినట్లు తెలిపారు. 11 మందికి మిమ్స్ హాస్పిటల్, శంకర్ఫౌండేషన్, కొలపర్తి హాస్పిటల్ కి రిఫరల్ పంపినట్లు తెలిపారు. అంగన్వాడీ వర్కర్స్ ఫుడ్ స్టాల్ ఏర్పాట్లు చేసారు. ఈ మెగా వైద్య శిభిరానికి ముఖ్య అతిథిగా వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబు, శ్రీనివాస్ మిశ్రా ఎంపీడీఓ వై.పద్మజ, మాజీ ఎంపీపీ గోరపల్లి శివ, వైసిపి మండల నాయకులు ఒబ్బిన నాయుడు, మేలాస్త్రి అప్పారావు, బొంతల వెంకటరావు సర్పంచ్ గేదెల రాములమ్మ,గేదెల త్రినాథమూర్తి, వైస్ సర్పంచ్ కె.నరసింగరావు,గైనిక్ డాక్టర్ ఏ. సుప్రజ పిల్లలు డాక్టర్ రాజశేఖర్ కంటి డాక్టర్ డి.జ్యోతి ప్రియాంక, ఇ.గోపాల కృష్ణ దా " సింహాద్రినాయుడు, డా. సీతామహాలక్ష్మి పంచాయతీ సెక్రటరీ బి.శైలజ, పీహెచ్సి సిబ్బంది, సచివాలయం సిబ్బంది, ఆశ వర్కర్స్, వాలంటీర్స్ పాల్గొన్నారు.

ప్రకృతి సేద్య కషాయాల తయారీ

విశాలాంధ్ర - పాచిపెంట : దశపత్ర పంచ పాత్ర జిల్లేడు కషాయం మరియు పేడ మూత్రం ఇంగువ ద్రావణాలను తయారు చేసి ప్రకృతి వైద్య కషాయాన్ని తయారు చేసుకోవచ్చు అని వ్యవసాయాధికారికే తిరుపతి రావు అన్నారు మండలంలో గల గోగడ వలస గురు నాయుడుపేట గ్రామాల్లో దశ పత్ర కసాయి తయారీ విధానం గూర్చి రైతులతో మాట్లాడారు తక్కువ ఖర్చుతో పర్యా వరణానికి ఎలాంటి హాని జరగకుండా చీడిపీడలను నివారించుకునేందుకు ప్రకృతి సేద్య కషాయాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు దశ పత్ర మరియు పంచ పాత్ర కషాయాలు అన్ని పంటలపై అన్ని రకాల ఆకు తినే మరియు కాయి తినే పురుగులను నివారించడానికి ఉపయోగపడుతుందని ఆరు నెలలపాటు నిల్వ ఉంటుందని తెలిపారు. రసాయన పొటాష్ ఎరువుకు ప్రత్యామ్నాయంగా జిల్లేడు ద్రావణం ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లేడు ఆకులలో ఉన్న లేటెక్స్ లో ఎన్నో పోషకాలు ఉంటాయని దీనిని కేవలం ఆవు మూత్రంలో నానబెట్టి 24 గంటల తర్వాత వడగట్టి పిచికారి చేసుకోవాలని ఆవు పేడ మూత్రం ఇంగువ ద్రావణం అన్ని రకాల తెగుళ్ళకు అన్ని రకాల పంటలపై సర్వరోగ నివారణగా పనికొస్తుందని తెలిపారు అనంతరం పాంచాలి మరియు గురువు నాయుడుపేట గ్రామాలను ప్రకృతి సేద్య గ్రామాలుగా 2023 రబీ సీజన్ నుండి పరిగి నుంచి కార్యక్రమాల విస్తరణ జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో వి ఏ ఏ శ్రీను మరియు ఐసిఆర్పిలు రైతులు పాల్గొన్నారు.

జానపద కథల పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర - విజయ నగరం : పిల్లలు రాసిన కళింగ సీమ జానపద కథలు పుస్తకాన్ని గిరిజన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టీవీ కట్టమని ఆవిష్కరించారు. గురజాడ స్మారక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో అరసం జిల్లా అధ్యక్షుడు జిఎస్.చలం అధ్యక్షతన మంగళ వారం జరిగిన సభలో ఈ పుస్తకావిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జానపద కథలు సేకరించి దాచుకోవలసిన అవసరం సమాజానికి ఎంతైనా ఉందని, దానికి విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ సంస్థలు ఎంతో పాటుపడాలని పేర్కొన్నారు. అలాంటి దీర్ఘకాలికమైనటు వంటి పనిని బద్రి కూర్మారావు వంటి ఉపాధ్యాయులు పూనుకొని జానపద సాహిత్యాన్ని రక్షించడానికి తన వంతు కృషి చేయడం ఎంతో ముదావహం అని ప్రశంసించారు. ఉత్తరాంధ్రలో వివిధ ప్రాంతాలలో తను పనిచేసిన పాఠశాలలో విద్యార్థులతో జానపద కథలను సేకరించి వాటిని క్రోఢీకరించి ఒక పుస్తక రూపంలో తేవడం జానపద సాహిత్యానికి ఎంతో తోడ్పాటునందించి నట్టు కవి రచయిత కిలపర్తి దాలి నాయుడు అన్నారు. జన విజ్ఞాన వేదిక నాయకులు ఎం. వి. ఆర్. కృష్ణాజి మాట్లాడుతూ ఇటువంటి పుస్తకాలు విద్యార్థులకు అందుబాటులో రావాలని అలాగే ఉత్తరాంధ్ర యాస, భాష పిల్లలు చదివి అర్థం చేసుకుంటే తెలుగు పై మంచి పట్టు సాధించగలరని పేర్కొన్నారు. తను చదివిన ప్రతి పాఠశాలలోనూ విద్యార్థులచే కనీసం 100 పద్యాలకి తక్కువ కాకుండా నేర్పిస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులు, అరసం అధ్యక్షులు జి.ఎస్.చలంను అభినం దించారు. అరసం ప్రధాన కార్యదర్శి రత్నాల బాలకృష్ణ అతిథులను సభకు పరిచయం చేశారు. తన పుస్తకాన్ని గిరిజన విశ్వవిద్యాలయం విసీ ఆవిష్కరణ చేయడం చాలా ఆనందంగా ఉందని ఈ పుస్తకాన్ని విద్యార్థులచే చదివించి జానపద సాహిత్యాన్ని వారికి మరింత సాన్నిహిత్యం పొందేలా చేయాలని కూర్మారావు కోరారు.. జక్కు రామకృష్ణ మాట్లాడుతూ బాలల్లో సాహిత్యాభిలాష పెపొందించడం అభినందనీయమన్నారు.

అజయ్ కుమార్ మిశ్రాని తక్షణమే మంత్రి మండలి నుంచి తొలగించాలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్

విశాలాంధ్ర - పాలకొండ : దేశవ్యాప్తంగా జరుగుతున్న బ్లాక్ డే సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి పిలుపులో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ మండలంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలోనిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు, లుంబురు గ్రామంలో పాల్గొని ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం విధానాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాయ మాటల గారడీని రైతంగంతో కలిసి విస్తృతంగా ప్రచారం చేశారు. జిల్లా సహాయ కార్యదర్శి వావిలాపల్లి రమణమూర్తి, లుంబురు గ్రామ అధ్యక్ష కార్యదర్శులు చోడరపు సాంబమూర్తి, లోలుగు సంఘమనాయుడు, బెజ్జిపురం వెంకటరమణ (అఖిలభారత గ్రామీణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు) పాల్గొన్నారు. కొండాపురం గ్రామంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గురుబిల్లి అప్పల నాయుడు, కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు కిమిడి రామమూర్తి నాయుడు పాల్గొనగా ఆ గ్రామంలో రైతు సంఘం నాయకులు విస్తృతంగా ప్రచారం చేస్తూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లఖింపూర్ ఖేరీ వద్ద ఆనాడు రైతులు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను వ్యతిరేకిస్తు ఆందోళన చేపట్టగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రిగా పనిచేస్తున్న అజయ్ కుమార్ మిశ్రా కుమారుడు ఇదే రోజున వాహనాలతో దాడి చేసి ఆందోళనకారుల పైకి కారుతో తొక్కించి వేయడంతో ఒక విలేకరితోపాటు, నాలుగురు రైతులు మృతిచెందారన్నారు. ఈరోజు రైతు సంఘాలు దేశవ్యాప్తంగా బ్లాక్ డే గా గుర్తించి ఆందోళన కార్యక్రమాలకు పిలుపు ఇవ్వడం జరిగిందని సంఘం జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నేటికీ అమలు చేయకపోవదాన్ని వ్యతిరేకిస్తూ ఆ ఘటనకు బాధ్యుడైన కేంద్ర సహాయ మంత్రిని తక్షణమే పదవి నుంచి తొలగించాలని, మరియు ఢిల్లీ నడిబొడ్డులో జరుగుతున్న ఉద్యమ వద్దకు వచ్చి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వ్రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ అక్టోబర్ మూడున బ్లాక్ డేగా జరుపుకోవడం జరుగుతుందని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతు పండించే వంటల ధరలకు అనుగుణంగా చట్టబద్ధత చేయాలని, రైతు వద్ద ఉన్న పంట అంతటినీ ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, ఆనాడు రైతులపై మోపిన కేసులన్నీ ఎత్తివేయాలని, ఆ సందర్భంగా మృతిచెందిన 750 రైతు కుటుంబాలకు పరిహారమిచ్చి ఆదుకోవాలని, డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫార్సుల మేరకు అన్ని పంటలకు కేంద్ర ప్రభుత్వం మద్ద ధరలను ప్రకటించాలని, కార్మికుల హక్కులను హరించే చట్టాలను వెనుక్కు తీసుకోవాలని నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో కొండాపురం గ్రామ అధ్యక్షులు బలగ దుర్గారావు, కార్యదర్శి మజ్జి సన్యాసినాయుడు, బలగ లక్ష్మ నాయుడు, బచ్చల రామ్మూర్తి, వంగవండు పురుషోత్తమ నాయుడు, గురువిల్లి చిన్నమనాయుడు, చాపల దుర్గారావు, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

గిరిజన అభివృద్ధికి సీఎం నిరంతర కృషి

విశాలాంధ్ర - వేపాడ : రాష్ట్రంలో గిరిజనుల నిరంతర అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని శృంగవరపుకోట ఎమ్మెల్యే కడపండి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండలంలోని కొండగంగుపూడి పంచాయతీలో 159 మంది గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు 235 ఎకరాలు డి- పట్టాల మంజూరుకు సిద్ధమైన సాగు హక్కు ప్రతులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు ఎన్నికల ముందు గిరిజనులకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ఒక్కొక్కటిగా అమలు చేసి అందిస్తున్నారని అలాగే రానున్న రోజుల్లో ఇంకా అనేక సంక్షేమ పథకాలను గిరిజనుల అభివృద్ధికై అందించే యోచనంలో సీఎం జగన్ ఉన్నారని, అలాంటి ముఖ్యమంత్రిని మరల రాష్ట్ర ముఖ్యమంత్రిగా గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.

పుష్పాలంకరణలో పైడితల్లి అమ్మవారు

నేడు అమ్మవారి పండగకు పందిరి రాట

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారు మంగళవారం ప్రత్యేక పుష్పాలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారికి చదురు గుడి వద్ద వేకువ జామునే పంచామృతాభిషేకాలు ఆలయ ఈవో కేఎల్ సుధారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులకు ఆలయ అర్చకులు ఏడిద వెంకటరమణ, పూజారి బంటుపల్లి వెంకట్రావు పూజలు నిర్వహించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు. నేడు అమ్మవారి పండగకు పందిరి రాట నగరంలో అక్టోబర్ 29 నుండి 31 వరకు నిర్వహిస్తున్న పైడితల్లమ్మ వారి సిరిమాను ఉత్సవాలలో భాగంగా బుధవారం ఉదయం పందిరి రాట కార్యక్రమానికి అంకురార్పణ చేయనున్నట్లు ఆలయ ఈవో కేఎల్ సుధారాణి తెలిపారు ముందుగా బుధవారం ఉదయం 8. 30 నిమిషాలకు దీక్షాధారణ కార్యక్రమం చదురు గుడి వద్ద జరుగుతుందని అనంతరం 9. 30 నిమిషములకు చదురు గుడి వద్ద ,11 గంటలకు వనం గుడి వద్ద పందిరిలాట కార్యక్రమాన్ని ఆలయ సంప్రదాయాలు ప్రకారం నిర్వహిస్తామని తెలిపారు.

ప్రజావసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పన

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : నగరంలోని దాసన్నపేట కాళీమాత ఆలయం జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన బీటీ రోడ్డును డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రజావసరాలకు అనుగుణంగా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి సమకూర్చుతున్నారన్నారు. ఇప్పటికే నగరంలో ప్రధాన రహదారులు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. అందరి సమిష్టి కృషితో మరింత అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దుదామని ఆకాంక్షించారు. 30 లక్షల రూపాయలతో కాళీమాత ఆలయం వద్ద ఏర్పాటుచేసిన రహదారి వల్ల ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. గతంలో గతుకుల మయంగా ఉండే రహదారిని నూతనంగా ఏర్పాటు చేయాలని స్థానికులు కోరిన వెంటనే డిప్యూటీ స్పీకర్ స్పందించి అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టారన్నారు. 6, 7 డివిజన్ల కార్పొరేటర్లు పొంతపల్లి మాలతి, ఆల్తి సత్యకుమారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనా పగ్గాలు చేపట్టిన తర్వాత సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిరాటంకంగా సాగుతున్నాయన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రత్యేక దృష్టితో తమ డివిజన్లో ఎన్నో ఏళ్ళుగా ఉన్న సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. గతంలో తాగునీటికీ అనేక ఇబ్బందులు ఎదుర్కొనే వారిని ప్రస్తుతం రోజు విడిచి రోజు తాగునీటి పంపిణీ జరగడంతో ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. మరిన్ని మంచి కార్యక్రమాలు అమలు కావాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, శాసనసభ్యులుగా కోలగట్ల వీరభద్ర స్వామిని మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జి కోలగట్ల కృష్ణారావు, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండలి డైరెక్టర్ సంఘం రెడ్డి బంగారు నాయుడు, బొద్దాన అప్పారావు, ఆల్తి శ్రీనివాసరావు, పొంతపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.